1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 336 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 336 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 05 December 2025 PAGES : 8 PRICE : 3/-

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం



**2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా**
**ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి**
**రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్**
**బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 04)**

2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. -మిగతా 2లో

## చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు: జగన్

**తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబుది దుష్ప్రచారం అంటూ జగన్ ఫైర్**
**కల్తీ నెయ్యి ట్యాంకర్లు లోపలికి వెళ్లాయా అని సూటి ప్రశ్న**



**కఠిన తనిఖీల తర్వాతే టీటీడీలోకి నెయ్యి ట్యాంకర్లు అనుమతిస్తారని వెల్లడి**
**దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని విమర్శ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 04)**

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. దీనిని పూర్తిగా దుష్ప్రచారంగా అభివర్ణించిన ఆయన, దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, -మిగతా 2లో

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి...

## ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

**చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన**
**జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం**
**రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన**
**ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల కొనసాగాలని ఆకాంక్ష**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 04)**

కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు.
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే -మిగతా 2లో

## ముఖ్యమంత్రిపై కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదు

### చంద్రబాబుపై బొత్స విమర్శలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 04)**

జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్న బొత్సప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించామని వెల్లడిసీఎంపై కేసుల ఉపసంహరణపై గవర్నర్‌కు, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్న బొత్స కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై శాసనమండలి విపక్ష నేత, -మిగతా 2లో

## అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్



**మాజీ సీఎం జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 04)**

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను 'అబద్ధాల అంబాసిడర్' అని అభివర్ణించిన ఆయన, రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంపై చేస్తున్న -మిగతా 2లో

## రష్యాలో ఎన్నారై 'ఎమ్మెల్యే'.. ఎవరీ అభయ్ సింగ్?



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 04)**

అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో అనిశ్చితి నెలకొన్న వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనను పాశ్చాత్య దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. మరోవైపు పుతిన్ పర్యటన సందర్భంగా ఇరుదేశాలు పలు కీలక ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్-500 క్షిపణి రక్షణ వ్యవస్థ అద్భుతమైందని.. వీటి కొనుగోలుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నించాలని ప్రవాస భారతీయుడు, రష్యా చట్టసభ సభ్యుడు అభయ్ సింగ్ సూచించారు.

**ఎవరీ అభయ్ సింగ్?**

బిహార్ రాజధాని పట్నాలో జన్మించిన అభయ్ సింగ్.. మెడిసిన్ చదివేందుకు 1991లో నాటి యూఎస్ఎస్ఆర్‌కు వెళ్లారు. కొంతకాలం తర్వాత అక్కడ అత్యంత చలి తీవ్రత దృష్ట్యా స్వదేశానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ యూనివర్సిటీ డీన్ సూచన మేరకు అక్కడే ఉండిపోయానని, ఇప్పుడది స్వగృహంలా మారిందని అభయ్ సింగ్ ఓసారి మీడియాతో చెప్పారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత పుతిన్‌ను తొలిసారిగా చూసిన అభయ్ సింగ్.. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందారు. కుర్స్క్‌లో స్థిరపడిన ఆయన కొంతకాలానికి రాజకీయాల్లో చేరారు.

**టోవోరాగ్.. కౌజుపిట్ట గుడ్లు : పుతిన్ ఇష్టపడే ఆహారం ఇదే..!**

అధికార యునైటెడ్ రష్యా పార్టీ సభ్యుడిగా ఉన్న సింగ్ కుర్స్క్ శాసనసభ డిప్యూటీ (మన దగ్గర ఎమ్మెల్యే మాదిరి)గా 2017 నుంచి కొనసాగుతున్నారు. స్థానిక ప్రజలతో -మిగతా 2లో

## పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం



**ముడి పొగాకుపై 60-70% విధింపు**
**వెయ్యి చుట్టలపై 25%.. లేదా రూ.5,000**
**వెయ్యి సిగరెట్లపై రూ.2,700 నుంచి రూ.11,000**
**బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 04)**

పొగాకు, దానితో తయారైన ఉత్పత్తులపై అధిక ఎక్సైజ్ సుంకం విధించేందుకు ఉద్దేశించిన 'సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు-2025'కు మూజువాణి ఓటుతో లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. జీఎస్టీ పరిహార సెస్సు ముగిసిన తర్వాత నుంచి చట్టం అమలయ్యేలా బిల్లును ప్రతిపాదించారు. సిగరెట్లు, చుట్టలు, హుక్కా, జర్దా, నమిలే పొగాకుపై ప్రస్తుతం 28% జీఎస్టీతో పాటు వేర్వేరు రేట్లతో సెస్సు ఉంది. త్వరలో ముడి పొగాకుపై 60-70 శాతం ఎక్సైజ్ డ్యూటీ పడనుంది. సిగరెట్లు, చుట్టలపై 25% ఉంటుంది. లేదంటే ప్రతి వెయ్యి చుట్టలకు రూ.5,000 చొప్పున పడుతుంది. పొడవు, ఫిల్టర్ ఆధారంగా ప్రతి వెయ్యి సిగరెట్లకు రూ.2,700 నుంచి రూ.11,000 వరకు విధిస్తారు. నమిలే పొగాకు -మిగతా 2లో

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి

### వెంకయ్య నాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 04)**

కుంటేనే ఏపీ, తెలంగాణలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న 'కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. "ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే.. అదే రామోజీరావుకు ఘన నివాళి. -మిగతా 2లో

## దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ: మంత్రి కొల్లు రవీంద్ర



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 04)**

దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి -మిగతా 2లో

## ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ఆరంభించండి

**ప్రకృతి సేద్యంపై రైతులకు ప్రధాని మోదీ పిలుపు**
**బహుళ ప్రయోజనాలున్నాయని వెల్లడి**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 04)**

భూసారాన్ని దెబ్బతీయడంతో పాటు విపరీతమైన ఖర్చులకు కారణమవుతున్న రసాయన ఎరువులు, పురుగు మందులపై ఆధారపడే వ్యవసాయాన్ని క్రమంగా వీడి ప్రకృతి సేద్యానికి మళ్లాలని రైతులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ప్రకృతి సేద్యాన్ని ప్రారంభించాలని, తద్వారా రాబడి పొందుతూ ఆత్మవిశ్వాసం పెరిగే కొద్దీ దానిని విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ప్రకృతి సేద్యం వల్ల దీర్ఘకాలంలో బహుళ ప్రయోజనాలున్నాయని తెలిపారు. భూమి సారవంతం కావడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సమకూరుతాయని సామాజిక మాధ్యమం 'లింక్డిన్'లో బుధవారం పెట్టిన పోస్టు ద్వారా వివరించారు. గత నెలలో కోయంబత్తూరులో నిర్వహించిన 'దక్షిణ భారత ప్రకృతి సేద్యం సదస్సు-2025'కు రైతుల ఆహ్వానించగా వెళ్లినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రకృతి సేద్యం ద్వారా సాధిస్తున్న విజయాలు తననెంతో విస్మయపరిచాయని పేర్కొన్నారు. వ్యవసాయదారులతో పాటు శాస్త్రవేత్తలు, విద్యాధికులు, వృత్తి నిపుణులు, కార్పొరేట్ ఉద్యోగాలు వదిలి వచ్చిన వ్యక్తులు కూడా ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారని తన దృష్టికి వచ్చిందని వివరించారు. -మిగతా 2లో

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి...

రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి–అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు.

నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.

ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

# చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు: జగన్

"కల్తీ నెయ్యి ఆరోపణలు ఉన్న ఆ ట్యాంకర్లు ప్రసాదం తయారుచేసే పోటులోకి వెళ్లాయా? అందుకు మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా?" అని సూటిగా ప్రశ్నించారు. టీటీడీలోకి వచ్చే

## మొదటి పేజీ తరువాయి

ప్రతి నెయ్యి ట్యాంకర్‌ను కఠినమైన తనిఖీలకు గురిచేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఏబీఎల్ సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, టీటీడీ సొంత ల్యాబ్‌లో కూడా పరీక్షలు పాస్ అయితేనే ఆ నెయ్యిని వినియోగానికి స్వీకరిస్తారని వివరించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించని ట్యాంకర్లను వెనక్కి పంపడం ఒక సాధారణ ప్రక్రియ అని జగన్ తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో 17 సార్లు, తమ ప్రభుత్వ హయాంలో 18 సార్లు ట్యాంకర్లను తిప్పి పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇంతటి పటిష్టమైన భద్రతా, నాణ్యతా ప్రమాణాలు అమల్లో ఉండగా కల్తీ జరిగిందని ఎలా అంటారని నిలదీశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన ప్రసాదంపై ఆరోపణలు చేస్తున్నారని జగన్ అన్నారు.

# అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

నీచ ఆరోపణలు, ఆయన ఐదేళ్ల అబద్ధపు పాలనపై ఆయనే బురద చల్లుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "జగన్ ఐదేళ్ల మోసపూరిత పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టి రైతుల హక్కులను తాకట్టు పెట్టారు. కష్టకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఆయన హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో కూడా విఫలమయ్యారు" అని ఆరోపించారు.తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "మేము అధికారంలోకి రాగానే ధాన్యం బకాయిలను, రైతు ఆత్మహత్యల పరిహారాన్ని వెంటనే చెల్లించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చాం. కేవలం 18 నెలల్లోనే మద్దతు ధరల కోసం రైతుల కోసం రూ. 800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచాం. రైతును రాజుగా చేసింది ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని వివరించారు.జగన్ అబద్ధాలు, తమ ప్రభుత్వ వాస్తవాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే రావాలని జగన్‌కు అచ్చెన్న సవాల్ విసిరారు.

# రష్యాలో ఎన్నారై 'ఎమ్మెల్యే'.. ఎవరీ అభయ్ సింగ్?

బలమైన సంబంధాలు పెంపొందించుకోవడమే స్థానిక చట్టసభకు రెండుసార్లు ప్రతినిధిగా ఎన్నికయ్యేలా చేసిందని అభయ్ చెబుతుంటారు. రష్యాలో భారతీయుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, వారు రాజకీయాల్లోకి రావాలని సూచిస్తున్నారు.

**ఎన్నడూ ఘర్షణ పడలేదు..**

గత ఏడు, ఎనిమిది దశాబ్దాల్లో భారత్–రష్యా మధ్య ఎటువంటి ఘర్షణపూరిత వాతావరణం ఏర్పడలేదని చెప్పిన సింగ్.. ఇరుదేశాల సంబంధాలు మరింత బలోపేతం అవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఎస్–500 క్షిపణి వ్యవస్థ సేకరించేందుకు భారత్ ప్రయత్నించాలన్నారు. భారత్ పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడి వెంట అక్కడి ఆరోగ్యశాఖ మంత్రి సహా భారీ బృందం ఇక్కడకు వస్తోంది. ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు వైద్య రంగానికి సంబంధించి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం

విషయంలో ఇది కిలోకు రూ.100 ఉంటుంది.

**ఇది సెస్సే.. అదనపు పన్ను కాదు: కేంద్రం**

బిల్లుపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "పరిహార సెస్సు ఖాతా కింద చెల్లించాల్సిన రుణ బాధ్యతలు తీరిపోయాక సెస్సు ముగుస్తుంది. కొవిడ్ సమయంలో పడిపోయిన ఆదాయ భర్తీకి రాష్ట్రాలు తీసుకున్న రుణాలన్నీ మరో రెండువారాల్లో తీరిపోతాయి. అప్పుడు పరిహార సెస్సు ఉండదు. అందువల్ల మునుపటిలా ఎక్సైజ్ మాకు రావాలని అనుకుంటున్నాం. ఇలా వచ్చే ఆదాయంలో 41 శాతాన్ని రాష్ట్రాలతో పంచుకుంటాం. ఇది సెస్సే తప్ప, అదనపు పన్ను కాదు. ఈ డబ్బును కేంద్రం తీసుకుపోదు. ఇది జీఎస్టీకి ముందూ ఉంది" అని ఆమె వివరించారు. పరిహార సెస్సు ముగిశాక కూడా అయోగ్య వస్తువులపై (డీమెరిట్ గూడ్స్‌పై) పన్ను కొనసాగుతుందని చెప్పారు. "గరిష్ఠంగా 40% చొప్పున జీఎస్టీ ఉంటుంది. ఒకవేళ ఎక్సైజ్ సుంకం వేయకపోతే పొగాకు ఉత్పత్తులపై నికర పన్ను ఇప్పుడున్న స్థాయి నుంచి తగ్గిపోతుంది. అలా జరగకుండా చూడటమే బిల్లు ఉద్దేశం" అని తెలిపారు.

**రైతుల ప్రయోజనాలూ ముఖ్యమే: పురందేశ్వరి**

పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడం మంచిదే అయినా ఆ పంట సాగుమీద ఆధారపడినవారిపై పడే ప్రభావాన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మరికొందరు సూచించారు. చర్చను దగ్గుబాటి పురందేశ్వరి (భాజపా) ప్రారంభిస్తూ.. పొగాకుపై 60 లక్షల మంది రైతులు, రెండు కోట్ల మంది కూలీలు ఆధారపడ్డారని చెప్పారు. పన్నుల్లో మార్పులు చేసేటప్పుడు రైతుల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు రైతులు విముఖం కాదని చెప్పారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి

భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకుని పాలన చేశారు. మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ బోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి.. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి" అని వెంకయ్య నాయుడు అన్నారు. (%జుదీఖినీజీబి ఆజీబిఖిలిరీనీ శ్రీలిగీరీ)

# దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ: మంత్రి కొల్లు రవీంద్ర

లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు." పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం" అని కొల్లు రవీంద్ర అన్నారు.

# ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ఆరంభించండి

ప్రకృతి సేద్యం ద్వారా వివిధ రకాల ఆహార ధాన్యాలు పండించడం, అంతర పంటలుగా కూరగాయలు, వివిధ రకాల పండ్ల మొక్కల సాగు, వీటికి అనుబంధంగా పాడి పశువులు, చేపల పెంపకం తదితరాలను చేపట్టి విజయపథంలో కొనసాగుతున్నారని తెలిపారు. సంప్రదాయ పంటల విత్తనాల పరిరక్షణకు జరుగుతున్న ప్రయత్నాలనూ ప్రధాని మోదీ ప్రశంసించారు. వివిధ ఉత్పత్తులకు అదనపు విలువ జోడించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచుకుంటున్నారని తెలిపారు. సంప్రదాయ సాగు పద్ధతులకు ఆధునిక శాస్త్రవిజ్ఞానం జత కలుస్తుందని, ప్రభుత్వ మద్దతు కూడా ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రిపై కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదు

వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో ఐదు ఇప్పటికే పనిచేస్తున్నాయని బొత్స గుర్తుచేశారు. ఇప్పుడు ఆ కాలేజీలను పీపీపీ మోడల్‌లో ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించామని, త్వరలోనే గవర్నర్‌ను కలిసి వాటిని అందజేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి తనపై ఉన్న కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదని బొత్స అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసుల నుంచి బయటపడటం సరికాదని, నిజాయతీపరుడైతే కోర్టుల ద్వారా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ విషయంపై గవర్నర్, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపోరాటానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు.ఇటీవల వచ్చిన తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని బొత్స మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా రైతులకు గిట్టుబాటు ధర లభించదని, ఎరువుల కొరత ఏర్పడుతుందని విమర్శించారు.గత 18 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడి అప్పుల్లో మాత్రం ముందుందని ఆరోపించారు. పవన్ కల్యాణ్ 15 ఏళ్లు కలిసి ఉండాలని కోరుకుంటే సరిపోదని, ప్రజలు కోరుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి 15 నెలలు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదని బొత్స వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని దండగ అనే చంద్రబాబుతో రైతులకు మేలు జరగదని, ఆయన సూట్‌బూట్ ధనవంతులకే ప్రాధాన్యతనిస్తారని ఆరోపించారు.

# కిట్స్‌కి గర్వకారణం
# ప్రపంచ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో డాక్టర్ కె గురుశంకర్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 4)

కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం విద్యా ప్రగతికి మరో ప్రతిష్టాత్మక విజయాన్ని అందుకుంది. ఈనెల విడుదలైన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఎల్సావీర్ సంయుక్త గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో, కిట్స్‌లో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె గురుశంకర్ ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్నారు. రసాయన శాస్త్రంలో, ముఖ్యంగా ఇనార్గానిక్, న్యూక్లియర్ కెమిస్ట్రీ రంగాల్లో ఆయన చేసిన పరిశోధనల సమగ్ర ప్రభావం, హెచ్ ఇండెక్స్, ఉపరంగ ర్యాంకులు వంటి అంతర్జాతీయ మెట్రిక్స్ ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. ప్రపంచస్థాయి శాస్త్రీయ పరిశోధనల మధ్య భారత వైజ్ఞానికుల ప్రాతినిధ్యాన్ని బలపరిచే విధంగా ఈ ర్యాంకింగ్ నిలిచింది.

**మేనేజ్‌మెంట్ అభినందనలు**

కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచస్థాయి శాస్త్రీయ వేదికపై మా అధ్యాపకులు గుర్తింపు పొందడం కిట్స్‌కు గర్వకారణం. మేము ఎప్పటికప్పుడు పరిశోధనకు, నవ్య ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే అకాడమిక్ వాతావరణాన్ని నిర్మిస్తున్నాము. ఆయన సాధన విద్యార్థులకూ అధ్యాపకులకూ ప్రేరణగా నిలుస్తుందిదని అన్నారు. కిట్స్‌లో మేము నిర్మించిన పరిశోధన–ప్రోత్సాహక వాతావరణానికి ఇది బలమైన సాక్ష్యం. ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణరెడ్డి మాట్లాడుతూ టాప్ 2% శాస్త్రవేత్తలలో స్థానం సంపాదించడం చిన్న విషయం కాదన్నారు. దీని వెనుక నిరంతర కృషి, శాస్త్రీయ దృక్పథం, ఉత్తమమైన పరిశోధన నిబద్ధత. కిట్స్‌లో మేము పరిశోధన–కేంద్రీకృత విద్యా విధానాన్ని అనుసరిస్తూ అధ్యాపకులు అభివృద్ధి చెందడానికి కావాల్సిన సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పరిశోధకుల మధ్య టాప్ 2%లో నిలవడం అత్యున్నత అకాడమిక్ గుర్తింపు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ హెచ్ఎస్ విభాగం తరపున ఆయన సాధన మాకు ఎంతో గర్వకారణమన్నారు. ఆయన పరిశోధన దృష్టి, విద్యార్థులతో భాగస్వామ్య పద్ధతి, అకాడమిక్ ప్రతిబద్ధత విభాగం వృద్ధికి కీలకంగా ఉన్నాయి. ఈ ర్యాంకింగ్ మా విభాగం స్థాయిని ఇంకా బలోపేతం చేస్తుందన్నారు. ఆయన సాధన మా విభాగ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లిందన్నారు.

**కిట్స్‌లో అధ్యాపకులకు ప్రోత్సాహక వాతావరణం**

కిట్స్ సంస్థ ఎల్లప్పుడూ పరిశోధన సమగ్రత, అంతర్‌శాఖాత్మక అధ్యయనం, ప్రయోగాత్మక జ్ఞానం, విద్యార్థి–అధ్యాపక మెంటరింగ్ వ్యవస్థలను బలోపేతం చేస్తూ అధ్యాపకులు తమ అకాడమిక్ లక్ష్యాలను సాధించేందుకు అనుకూల పర్యావరణాన్ని సృష్టిస్తోంది.

డాక్టర్ గురుశంకర్ వంటి పరిశోధకులు సాధించిన విజయాలు ఆ వాతావరణం ప్రభావవంతంగా పనిచేస్తోందని సాక్ష్యం. డాక్టర్ గురుశంకర్ వంటి శాస్త్రవేత్తలు కిట్స్ ప్రతిష్టను జాతీయ–అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారు.

**విభాగం తరపున సత్కారం**

ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని కిట్స్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం తరపున డా. గురుశంకర్‌కు ఘన సత్కారం నిర్వహించారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన శాస్త్రీయ సేవలను ప్రశంసిస్తూ పలువురు మాటలందించారు. ఈ గుర్తింపు కిట్స్ విద్యా స్థాయిని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మరింతగా ఎదిగేలా చేస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ అంతర్జాతీయ గుర్తింపుతో కిట్స్ విద్యా–పరిశోధన రంగాలలో మరింత స్థాయి పెంచుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపి భవిష్యత్తు పరిశోధనలకు శుభాకాంక్షలు అందజేశారు.



# నూతలపాటి వీర బ్రహ్మాచార్యులకు ఘన సత్కారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)

ప్రకాశంజిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పులూరి చిన్న బ్రహ్మయ్యాచార్యులు సహకారంతో నూతలపాటి వీరబ్రహ్మ చార్యులు కి గురువారం ఘన సత్కారం చేశారు. అనంతరం కార్యనిర్వాహక అధ్యక్షులు వేల్పూరి రామారావు చేతుల మీదుగా వృద్ధాప్య పెన్షన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి కడియంపాటి గౌరీ శంకర్, కోశాధికారి నూతక్కి శివకృష్ణమాచార్యులు, పరిషత్ కవి వరేణ్యులు ఇంకొల్లు మధుసూదనాచార్య, పాలెపు వెంకటేశ్వరశర్మ, నల్లపాటి కుమారస్వామి శర్మ, భాగవతార్, ప్రత్తిపాటి విశ్వబ్రహ్మాచార్యులు, తణుకు కుమార్, తదితర సంఘీయులు పాల్గొన్నారు. సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటాం




- జనవరికి మార్కాపురం జిల్లా అవుతుంది
- వైసీపీ వారు పనికట్టుకుని జిల్లా గురించి అసత్య ప్రచారం చేస్తున్నారు
- గతంలో జిల్లా పోరాటలను వైసీపీ వాళ్లు వ్యతిరేకించారు
- మంచి చేసే నాయకులను, పార్టీని ఆదరించాలి
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 4)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రుణపడి ఉంటామని, జనవరికి మార్కాపురం జిల్లా అవుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం మండలంలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో మార్కాపురం డివిజన్ డెవలప్మెంట్ అధికారి నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నూతన డిడిఓ ఆఫీసులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు, స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని గోగులదిన్నె గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 రోజులు పాటు పోరాటాల ఫలితంగా మార్కాపురం జిల్లా వచ్చిందన్నారు. దానికి ఈ ప్రాంత ప్రజలంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని అన్నారు. జిల్లా ప్రకటన వచ్చింది. జనవరికి మార్కాపురం జిల్లా అవుతుంది. వైఎస్సార్‌సీపీ వారు పనికట్టుకుని జిల్లా గురించి అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో జిల్లా పోరాటలను వైసీపీ వాళ్ళు వ్యతిరేకించారు. చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టుకున్నాము. గతంలో జగనన్న పేరుతో చాలా పథకాలకు పేర్లు పెట్టుకున్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారు. మంచి చేసే నాయకులను, పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో కంపెనీలు ఇతర ప్రాంతాలకు వెళ్ళాయి. నూతన విధానంతో అధునాతన సాంకేతిక పరికరాలతో మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. మార్కాపురంలో మినీ మిర్చి యార్డు తీసుకుని వస్తున్నామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే వైసీపీ నాయకులు ప్రారంభోత్సవం చేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని నాయకులకు సూచించారు. మన ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతన్న మీకోసం అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వం సలహాలు, సూచనలు ఇస్తుందన్నారు. గతంలో ఎవరైనా మీ ఇల్ల వద్దకు వచ్చి సేవలు చేసారా అని అన్నారు. మార్కాపురంలో అభివృద్ధి చేసామని మేము గర్వంగా చెప్పుకుంటున్నాము. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కంటే అధికంగా సంక్షేమ పథకాలను ఇచ్చాము. మార్కాపురం చెరువు నిండింది. ప్రస్తుతం బోడపాడు చెరువుకు నీరు చేరుతుంది. త్వరలో అది కూడా నిండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల అధికారులు, గ్రామం ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారితో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారి ఉండటం వలన క్షేత్రస్థాయిలో పరిస్థితులపై పర్యవేక్షణ పెరిగి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. పాత జడ్పీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒంగోలు డివిజన్ డెవలప్మెంట్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, డ్వామా ఏ.పీ.డీ. కార్యాలయాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో వినూత్న మార్పులు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే



ఎంపీడీవోలకు ప్రమోషన్లు ఇచ్చి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా బాధ్యతలను అప్పగించిందన్నారు. దీని ద్వారా ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఎంపీడీవోలకు ప్రమోషన్లు లభించడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలోని డివిజనల్ స్థాయి కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అధికారులు పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. దీనికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల కార్యాలయాలను చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించి, అనంతరం ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని కలెక్టర్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు వీక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, జడ్పీ సీఈవో జాలమ్మ ( ఇంచార్జ్), ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఎల్‌డిఓ సువార్త, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**

ఎంపీడీవోలుగా నియమితులై 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నప్పటికీ ఎంపీడీవోలుగానే కొనసాగుతున్న తమకు ప్రత్యేక గుర్తింపు (తరువాయి 4లో...)

4

# జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష

- నాణ్యమైన దర్యాప్తుతో గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలి
- గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కోర్టుల్లో నిందితులను దోషులుగా నిరూపించి శిక్షలు శాతం పెంచేలా శ్రమించాలి
- జిల్లాలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలి
- ప్రాపర్టీ నేరాల కట్టడి చేస్తూ రికవరీ శాతం పెంచేలా కృషి చేయాలి
- ఫోక్సో కేసుల విచారణ వేగవంతం చేయాలి
- నిర్ణీత సమయంలో విచారణ పూర్తిచేసి భాదితులకు న్యాయం చెయ్యాలి
- రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు ఇంకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి
- ఎన్ఫోర్స్మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలి
- జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

దర్యాప్తులో ఉన్న శారీరిక నేరాలు, దొంగతనం, గంజాయి, ఇతర గ్రేవ్ కేసులు, కేసుల గుడ్ ట్రయల్ మానిటరింగ్, ఎన్ఫోర్స్మెంట్, రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాలపై జిల్లా పోలీస్ కార్యాలయ నుండి ఒంగోలు,




దర్శి, కనిగిరి మరియు మార్కాపురం సబ్ డివిజన్ల డీఎస్పీ, సీఐ, ఎస్ఐలతో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా కేసుల సత్వర పరిష్కారంకు దోహదపడే విధంగా తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని, సమగ్ర దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్ట్ చేసే విధంగా, తగిన సాక్ష్యాధారాలతో కోర్ట్‌లో నిర్ణీత సమయంలో (తరువాయి 4లో...)

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

రాష్ట్రంలో సీజన్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో సీజనల్ వ్యాధులు, వరిధాన్యసేకరణ, ఎరువుల సరఫరా, ప్రభుత్వ సేవలపై ప్రజా స్పందన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో సీజన్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమా లుముమ్మరంగా చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాల్లో పారిశుద్ధ్యం తోపాటు సురక్షితమైన తాగునీటిని ప్రజలకు సరఫరాచేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో వరి ధాన్య సేకరణ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్లకు చెప్పారు. (తరువాయి 4లో...)

# దళిత విద్యార్థిని చితకబాదిన విజేత కాలేజీ టీచర్ శ్రీరాములు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)

కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలానికి చెందిన కుమ్మరి కుంట రాజు కుమారుడు కుమ్మరి కుంట నోయల్ కనిగిరిలో ఉన్న విజేత కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. (తరువాయి 4లో...)



# ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటాం








## వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక చొరవ

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి

వృద్ధురాలి సమస్యను తీర్చాలి

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో

వృద్ధురాలి సమస్య పరిష్కరించిన ఎస్ఐ వి సాంబశివయ్య




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 4)**

మండలంలోని గుండంచర్ల గ్రామానికి చెందిన దూదేకుల పెద్ద పీరమ్మకు 80 సంవత్సరాలు. వృద్ధాప్యం చేత మంచానికి పరిమితమై ఉండగా, ఆమెను కోడలు దూదేకుల బీజమ్మ పట్టించుకోకపోవడం, తరచూ దురుసుగా ప్రవర్తించడం, కుమారుడు దూదేకుల కాసిం పీరా కూడా సకాలంలో చూసుకోకపోవడం వల్ల ఆమె తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గ్రామస్తులు "మీకోసం" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే జిల్లా ఎస్పీ స్పందించి పెద్దారవీడు ఎస్ఐ వి సాంబశివయ్యకి వెంటనే వృద్ధురాలు ఉన్న చోటుకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్దారవీడు ఎస్ఐ వి సాంబశివయ్య గుండంచర్ల గ్రామానికి వెళ్లి వృద్ధురాలు పెద్ద పీరమ్మను కలిసారు. ఆమె సమస్యలను పూర్తిగా తెలుసుకుని, ఆమెను ఇబ్బందులకు గురి చేస్తున్న కోడలు బీజమ్మకు, కుమారుడు కాసిం పీరాకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వృద్ధులను సంరక్షించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని వారికి హెచ్చరికలు జారీ చేశారు. సీనియర్ సిటిజన్ రక్షణ చట్టాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం వృద్ధురాలి కొడుకు, కోడలు ఇకమీదట ఆమెను జాగ్రత్తగా చూసుకుంటామని హామీ ఇచ్చారు.వృద్ధురాలి సమస్యలను తీర్చేందుకు ముందుకు వచ్చిన జిల్లా ఎస్పీ మానవీయ ధోరణిని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా చర్యలు తీసుకుంటామని, అలాగే శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి తండులాభిషేకం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)**

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి జయంతోత్సవం సందర్భంగా గురువారం శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ఒంగోలు కర్నూలు రోడ్డు సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రక్కన శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి భక్తులచేత విశేషంగా తండులాభిషేకం అనగా 500 కిలోల బియ్యంతో అభిషేకము, యజ్ఞమహోత్సవం నిర్వహించడం జరిగింది. అభిషేకం చేసిన బియ్యాన్ని అనార్ధులకు వృద్ధాశ్రమాలకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమ నిర్వహణ శైవాగమ పురోహితులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ఆలయ ప్రధానా ర్చకులు బ్రహ్మశ్రీ ఇంకొల్లు మధుసూదనాచార్య , గౌరవ సలహాదారులు దేపూరి వెంకట్రావు, నిమ్మల అనిల్ కుమార్ ,రిటైర్డ్ ఎమ్మార్వో శోభిరాల సుబ్బారావు, ఆలయ ధర్మకర్తలు పేలప్రోలు రామకృష్ణ పరమహంస, ఐరా మీడియా ఎండీ కొత్తపల్లి సోనాక్షి, తణుకు కుమార్ భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష



కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయడంతో పాటు, కేసుల్లో శిక్షాశాతం పెంచేందుకు ఎక్కువ కృషి చేయాలని సూచించారు. సంవత్సరం ముగింపు సందర్భంగా పెండింగ్ కేసులను త్వరితగతంగా తగ్గించాలన్నారు. రానున్న లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను లిస్టు అవుట్ చేసి, ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం తోపాటు, విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు . పోక్సో, మహిళల కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదై వెంటనే విచారణ వేగవంతం చేయలని, నిర్ణీత సమయంలో ఛార్జి షీట్ ఫైల్ చేయుటకు ప్రత్యేక భాద్యత తీసుకోవాలని, కోర్టు లో నేరం రుజువు చేసి నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. గంజాయి పెండింగు కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, గంజాయి రవాణా చేసేవారు, రిసీవ్ చేసుకునే వారితో పాటు లోకల్ పెడ్లర్స్ గుర్తించాలన్నారు. దీంతో పాటు పెడ్లర్స్ కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి చర్యలు తగిన తీసుకోవాలని, గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించే విధంగా ప్రత్యేక ప్రణాళికలను రూపకల్పన చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇదిలా ఉంటే ముఖ్యంగా పొగమంచు ఏర్పడే సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. నేర చరిత్ర, చెడు నడత(షీటర్స్) గల వ్యక్తులపై నిఘా వుంచాలని, వారి యొక్క కదలికలను, దైనందిన జీవన విధానాన్ని, వారు చేసే పనులు, ప్రవర్తన పై నిఘా ఉంచాలని, ఏవైనా అనుమానిత చర్యలు ఉంటే వెంటనే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. పదేపదే నేరాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నవారిని అలాగే గంజాయి కేసుల్లో ఉన్న ముద్దాయిలపై అధికారులతో సమీక్షించి, వీరిపై పీడి చట్టం అమలు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, డిసిఆర్ బి సిఐ దేవ ప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థిని చితకబాదిన విజేత కాలేజీ టీచర్ శ్రీరాములు

అల్లరి చేసినాడని వ్యక్తిగత దూషణలతో రూములోకి తీసుకెళ్లి తలుపుపెట్టి మరి మీ మాదిగలకు చదువు ఎందుకురా చెప్పులు కుట్టుకొని డబ్బులు కొట్టుకోకుండా అని కింద పడేసి విచ్చలవిడిగా కొట్టడం ఇది సబాబు కాదని శ్రీరాములపై కఠిన చర్యలు తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు తప్పు చేస్తే ఏదైనా తల్లిదండ్రులకు తెలియపరచి అతనిపై చర్యలు తీసుకోవాలని, తప్ప ప్రత్యేకంచి రూమ్ లోకి తీసుకెళ్లి డోర్ పెట్టి కింద పడేసి కులదూషణతో విచ్చలవిడిగా వాతలు పడేటట్టు కొట్టటం సబాబు కాదని ఆయన అన్నారు. కుమ్మరి కుంట నోయల్ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని పరమర్శించటం జరిగింది. విజేత కాలేజీ టీచర్ శ్రీరాముల పై ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి తగు న్యాయం చేయాలని వారు కోరారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)**

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం దత్త జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాశ్వత ఉభయ కర్తలతో సామూహికంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సద్గురు సాయి సేవాసమితి ఆద్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కుందురు తిరుపతి రెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నార్ల పాటి సాంబశివరావు,తంగుటూరి గోవిందరావు, మండ్లా వెంకటేశ్వర్లు, సింగరాజు మాలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, ఏసీ చెంచులు, పెన్నా వెంకటేశ్వర్లు, సభ్యులు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రాచర్ల నరేష్, పాల్వాది జగదీష్, పాల్వాది జయరాం, చక్కా హేమలత, అద్దంకి సుబ్రహ్మణ్యం, రాచర్ల నరేష్, పేర్ల రమేష్, పైడిమర్రి సుబ్బయ్య, చక్కా కేశవ, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు, దేవాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, రెవెన్యూ శాఖలలో సేవల గురించి సర్వేలో ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేశారని ఆయన చెప్పారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికారులు పనిచేయాలని ఆయన చెప్పారు. ప్రకాశం జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయశాఖ జె.డి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారితో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం




లభించేలా ప్రమోషన్లు ఇచ్చిన ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్‌కు మార్కాపురం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం నుంచి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఉప ముఖ్యమంత్రితో మాట్లాడారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనుల్లో వేగం పెరిగేలా చూస్తామన్నారు.

# అక్రమార్కుల చేతుల్లోని ప్రభుత్వం భూములు పేదలకు దక్కేవరకు పోరాడుదాం

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 4)

ప్రభుత్వ భూములు అక్రమంగా కాజేసి అనుభవిస్తున్న పెత్తందార్ల చేతుల్లోని భూములను అర్హులకు దక్కేవరకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. హాజీపురం, మిట్టపాలెం, కొత్త సీతారాంపురం గ్రామాలకు చెందిన పేదలు గురువారం కనిగిరిలో ఎర్రజెండాలు చేతగోని భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీవో ఆఫీసు వద్ద జరిగిన ధర్నా లో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ఉన్న 60 సర్వే నంబర్లలో గల 230 ఎకరాలను హనుమంతునిపాడు మండలం లోని హాజీపురం, మిట్టపాలెం, కొత్త సీతారాంపురం గ్రామాలకు చెందిన పెత్తందారులు అనర్హుల పేరుతో 2000 సంవత్సరంలో అక్రమంగా పట్టాలు పొంది అనుభవిస్తున్నారని తెలిపారు. పట్టాలు పొందిన వారిలో ఆ గ్రామాలకు చెందినవారు ఒక్కరు కూడా లేరని అన్నారు. వివిధ సంవత్సరాలలో అనేక గ్రామాల నుంచి పొగాకు బ్యార్నీల పనులు కోసం, ఇతర పనుల కోసం వలస వచ్చి వెళ్లిన వారి పేర్లు పెట్టి అక్రమార్కులు, అధికారులు, రాజకీయ నాయకులు కలిసి ఆ భూములను దొంగ పేర్లతో పట్టాలు సృష్టించారని తెలిపారు. ఈ అక్రమ పట్టాలను రద్దుచేసి ఆ గ్రామాల్లోని భూమిలేని నిరుపేదలకు భూములు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం గత 20 సంవత్సరాలుగా పోరాడుతున్నదని తెలిపారు. నాటి కందుకూరు ఆర్డిఓ ఈ అక్రమాలను విచారించి 54 అనర్హుల చేతుల్లోని 230 ఎకరాలకు చెందిన పట్టాలు రద్దు చేయాలని, అనర్హులందరికీ నోటీసులు ఇవ్వాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారని తెలిపారు. 20 ఏళ్లు గడిచినా అనర్హుల చేతుల్లోని భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకో లేదంటే అక్రమార్కులకు కొమ్ముగాస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు కదలనందున కర్నూల్ లోకాయుక్త కోర్టులో కేసు వేసామని తెలిపారు. అక్రమార్కులు అధికారుల అండతో ఆ కేసు పై స్టే ఆర్డర్ తెచ్చారని వివరించారు. ఆస్టియా ఆర్డర్ ను తొలగించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారుల మీద ఉందని తక్షణమే ఆ ప్రయత్నం చేయాలని కోరుతూ ఈ ధర్నా చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ అధికారులు తగిన విధంగా స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూములన్నీ అక్రమార్కులు కాజేస్తుంటే గుడ్ల అప్పగించి చూస్తున్న ప్రభుత్వ అధికారులు... పేదవాళ్లు ఏదన్నా సెంటో కుంటో పోరంబోకు భూమిలో సాగు చేసుకుంటుంటే అక్రమ కేసులు బనాయించి అదిరించి బెదిరించి తరిమేస్తున్నారని మండిపడ్డారు. పెత్తందారులు వందల ఎకరాల ఆక్రమిస్తుంటే నోరు మెదపట్లేదని అన్నారు. హనుమంతునిపాడు మండలంలో అనేక గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో అన్యాక్రాంతమైపోతున్న భూములు ప్రభుత్వ స్వాధీనం చేసుకొని తమకు పంచాలని దశాబ్దాలుగా పోరాడుతున్న కనీసం ఆర్చీలు పరిశీలన కూడా చేయటం లేదని ఆగ్రహించారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే ఎర్రజెండాలు చేత కొట్టి పేదలను సమీకరించి ప్రభుత్వ భూములు జండాలు పాతి స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో ఆఫీసులో అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురునాథం రాములు, బడుగు జనార్ధన్, ప్రేమ్ కుమార్, పోలమ్మ, అశ్విని, గురుస్వామి, ప్రకాష్, ఇజ్రాయిల్, దానేలు, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

---

## తాగునీటి వనరుల నీటి నాణ్యత పరిశీలన

### మున్సిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్‌రెడ్డి








(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)

పట్టణంలోని తాగునీటి వనరులు, రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించి వాటి బాగుగు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం జలరక్ష మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలకసంఘం పరిధిలోని పాతకూచిపూడిపల్లి, మాచవరంలలోని నీటి ట్యాంక్ లను శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గల నీటి సరఫరా ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను డిసెంబర్ నెల సేఫ్ వాటర్ మంత్ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. శుద్ధి చేయని భూగర్భజలాన్ని తాగడానికి లేదా వంట కార్యకలాపాలకు వినియోగించ వద్దని తెలిపారు. అవసరమైతే స్నానము మరియు ఇతర గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారి మార్గదర్శకత్వంలో ఇంటింటింకి కుళాయి ఏర్పాటు చేసి త్రాగు నీరు అందిచేలా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కనిగిరి ఆర్.డబ్ల్యు.ఎస్ కార్యాలయంలోని సిపి.డబ్ల్యు.ఎస్ స్కీం మరియు బోర్ వెల్స్ ప్రాంతాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగానికి అవసరమైన మరమ్మతులు, ట్యాంకుల శుభ్రపరిచే పనులు, పైప్ లీకేజీల సరిదిద్దే పనులను తక్షణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, పుర ప్రజలు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు మాధవరావు, కోటేశ్వరరావు, సచివాలయ ఎమినిటి సెక్రెటరీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

---

## విద్యా సంస్థలు బంద్ విజయవంతం

### జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా బంద్ ప్రకటించిన విద్యా సంస్థలు

### ర్యాలీలు, నిరసనలతో బంద్ విజయవంతం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పాలకులు వైఫల్యం చెందారు, పోరాటం ద్వారా సాధించాలి. ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, జేఏసి నాయకులు మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని, జిల్లా యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ లకు నిధులు కేటాయించి నిర్మాణం ప్రారంభించాలని, సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీ నుండి పీజీ వరకు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కారం చేయాలని 10రకాల డిమాండ్లతో బంద్ నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై సైకిల్ యాత్రలు, ధర్నాలు, చలో విజయవాడ వంటి పోరాటాలు జరిగాయి.

విద్యాశాఖ మంత్రితో చర్చలు నిర్వహించినా సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యపు ధోరణికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఒంగోలు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, జేఏసి కమిటీల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మూయించారు, నెల్లూరు బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సీహెచ్ వినోద్, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు. మార్కాపురంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి పాల్గొని ర్యాలీ నిర్వహించి బందును జయప్రదం చేశారు. దర్శిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొని విద్యార్థులతో సభ నిర్వహించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కనిగిరిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారావు పాల్గొని బంద్ నిర్వహించారు. గిద్దలూరులో జిల్లా అధ్యక్షులు కే ఆరోను, నాయకులు తేజ, అమర్నాథ్ పాల్గొని బందు నిర్వహించారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వోకి ఇచ్చారు. చీమకుర్తి లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దేవరాజు పాల్గొని బంధు నిర్వహించారు. సింగరాయకొండలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దేవా పాల్గొని బందు నిర్వహించారు. సంతమతలపాడు మండలం మంగమూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ పాల్గొని బంద్ నిర్వహించారు. కొండేపిలో విద్యార్థులు బంద్ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కేజీ మస్తాన్ మద్దతు తెలిపారు.






---

## అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వెంకటసుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 4)

అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బద్వేల్ మండలం ఎత్తి రాజు పల్లె గ్రామానికి చెందిన నాగేళ్ళ వెంకటసుబ్బారెడ్డిని రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగిందన్నారు. గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా, పనిచేస్తూ రెడ్డి సంఘంలో పనిచేసిన అనుభవం దృష్ట్యా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతను అఖిలభారత రెడ్డి సంఘం అభివృద్ధికి పాటుపడతానని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రెడ్డి జాతీయ అభివృద్ధికి కృషి చేస్తానని అదేవిధంగా నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ భూపాల్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సోదరి పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి లకు ధన్యవాదాలు, తెలియజేస్తున్నామన్నారు.

---

## మంత్రి స్వామి కి జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, డిశంబర్ 4)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలు తూర్పునాయుడు పాలెంలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చీమకుర్తిలో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 4)

జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బంద్‌లో భాగంగా చీమకుర్తిలో బంద్ విజయంతంగా పూర్తి అయ్యింది. కొన్ని విద్యాసంస్థలు ముందుగానే సెలవలు ప్రకటించగా సెలవు ప్రకటించని విద్యాసంస్థలకు వెళ్లి బంద్ యొక్క ఆవశ్యకతను తెలియచేసి పాఠశాలకు బంద్ ప్రకటించారు. మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని, జిల్లా యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ లకు నిధులు కేటాయించి నిర్మాణం ప్రారంభించాలని, సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీ నుండి పీజీ వరకు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కారం చేయాలని 10 రకాల డిమాండ్లతో బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి జి దేవరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్ కార్యక్రమంలో ఇ శ్రీకాంత్, బి రవితేజ, ఎ మణికంఠ, యస్వంత్, జానీ కొంత మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 4)

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జాబ్ మేళా వాల్ పోస్టర్‌ను గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9న అద్దంకి నియోజకవర్గంలో 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాలో విభిన్న రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి మాధవి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్ బేగాల, ఏడీఎస్డీ, రవికిరణ్, డీఎంహెచ్‌ఓ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే శిద్దా నివాసంలో అయ్యప్ప మహా పడి భజన

### సర్వ దీక్షా మాలలు ధరించిన భక్తులకు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)



ఒంగోలులోని తమ నివాసంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి, దుర్గా అమ్మ వారి అఖండ పడిపూజ మహెూత్సవం , భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివస్వాములు, ఆంజనేయస్వాములు, భవాని మాతలు అందరూ ఈ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించి హరిహర సుతుని కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)**

ఒంగోలులో పట్టణంలో వై వి సుబ్బారెడ్డి స్వగృహంలో గురు వారం ఆయనను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ విషయాలు చర్చించారు. అనంతరం వైవి సుబ్బారెడ్డిని అన్నా రాంబాబు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి స్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 4)**

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తూర్పు నాయుడు పాలెంలో గురువారం స్వామి నివాసం వద్దకు వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ కర్ణ తిరుపతమ్మ ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండల నాయకులు మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, రమణారెడ్డి ,రాఘవరెడ్డి, కుంకు సురేష్, ఉన్నం శ్రీనివాసరావు, పల్లపోతు వెంకట్రావు, మన్నెం రమణయ్య, నల్లూరి తిరుపతి నాయుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం

రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు
ఒంగోలు రైల్వే స్టేషన్ మరియు రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు
రైలులో సుమారు 6.5 కిలోల గంజాయి స్వాధీనం ప్రకాశం పోలీస్‌లు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)**

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, సిబ్బంది కలసి మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్ తో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. రైలులో పోలీస్ లు తనిఖీలు చేపట్టగా 6.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని తమిళనాడు రాష్ట్రానికి చెందిన పి రమేష్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు శివరామయ్య, సుదర్శన్, చెంచయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకొని మోసం చేశాడు

### ఒంగోలుకు పిలిపించి మహిళల పై దాడిచేసి, దళితులపై దౌర్జన్యం చేశాడు
### మీడియా సమావేశంలో దళిత నేత నీలం సమక్షంలో
### నెల్లూరు మహిళల అక్రందన నీలం నాగేంద్ర



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)**

తెలుగుదేశం పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకొని తమను మోసం చేశాడని, ఒంగోలుకు పిలిపించి తమ పై దాడి చేసి అడ్డుపడ్డ దళితులను దూషించి, దౌర్జన్యం చేశాడని నెల్లూరుకు చెందిన మహిళలు మంచికలపాటి అనిత, కడప కామేశ్వరీలు అక్రందించారు. గురువారం స్థానిక యంసిఏ భవనంలో జరిగిన దళితనేత నీలం నాగేంద్రరావు సమక్షంలో విలేకర్ల సమావేశంలో పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి బాధితులు మాట్లాడారు. పేర్నమిట్ట సర్వే నెం.148/1లో తమకు హక్కు లేని నీలం నాగేంద్రరావుకు సంబంధించిన య.1-04 సెంట్ల భూమికి తమ వద్ద నుండి తమను ప్రలోభపరచి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకున్నాడు. ఆ సందర్భంగా ఒంగోలు రిజిష్టర్ ఆఫీసులో ఈ డాక్యుమెంట్ క్రింద మరో డాక్యుమెంట్ పెట్టి తమ సంతకాలు తీసుకున్నట్లు ఇటీవల తమకు తెలిసిందన్నారు. పేర్నమిట్ట సర్వే నెం.138/3లో య.2-73 సెంట్లలో తమకు హక్కు గల భూమికి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి 2021వ సంవత్సరములో య. 1-48 సెంట్లు భూమికి తమను మోసం చేసి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకున్నడన్నారు. తమ ఇద్దరి కుమార్తెలకు చేరొ కోటి రూపాయలు చొప్పున డబ్బులు ఇస్తానని చెప్పి తమ పెద్ద కుమార్తె పెళ్ళికి కూడా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడన్నారు. తమ కుమార్తె పెళ్ళి కోసం పేర్నమిట్ట సర్వే నెం. 138/3లో య.2-73 సెంట్లలో య. 1-48 సెంట్లు భూమిని మంగమూరు ఎస్సీ కులానికి చెందిన కంకణాల



గోపి, పెయ్యాల తిరుపతిస్వామి అనువార్లకు అగ్రిమెంట్ చేసియున్నామన్నారు. నీలం నాగేంద్రరావుకు సంబంధించిన సర్వే నెం. 148/1రులో య. 1-04 సెంట్లు తమకు హక్కు లేకపోయిన తాను అధికార పార్టీ నాయకుడ్ని అని తనకు ముఖ్యమంత్రి జగన్ బంధువునని బెదిరించి 2021లో 3 లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకున్నాడన్నారు. ఈ భూమి విషయమై నీలం నాగేంద్రరావు భూమి వద్ద ఆందోళన చేసి సూర్యప్రకాష్ రెడ్డిపై కూడా కేసులు పెట్టారన్నారు. తమ మీద కూడా కేసులు పెడతారని తాము భయపడుతుండగ సూర్యప్రకాష్ రెడ్డి మీకేం కాదులే నేను ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరాను నేను చెప్పినట్లు వినకపోతే పేర్నమిట్టలో మీకున్న భూములు మొత్తాన్ని అక్రమించి అమ్ముకుంటానని మమ్మల్ని బెదిరిస్తూన్నారు. 22.04.2021న ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సి.యస్.నెం. 709914తో 100 రూపాయల నాన్ జూడిషియల్ స్టాంపు పేపరుపై ఒప్పుదల పత్రం తేది. 22.04.2011న పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి మంచికలపాటి అనితకు, కడప కామేశ్వరీలకు వ్రాసి ఇవ్వడం చీటింగ్లో కెల్లా చీటింగ్. 2021 స్టాంపు పేపరుపై 10 సంత్సరాలము ముందు 2011 తేదీతో ఒప్పుదల పత్రం ఇవ్వడం పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి చీటింగ్ ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈ క్రమంలో మధ్యవర్తుల ద్వారా ఒంగోలుకు మంచికలపాటి అనితకు, కడప కామేశ్వరీలు వారి బంధువులను అగ్రిమెంట్ వ్రాయించుకున్న కంకణాల గోపి, పెయ్యాల తిరుపతిస్వామిలను పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి పిలిపించుకున్నాడు. మంగమూరు రోడ్డు, 2వ లైనులో నాయుడు అనే వ్యక్తి ఇంట్లోకి మాట్లాడుదాం అని పిలిపించి జయవరం కోటిరెడ్డి, దావూలూరి రమేష్లతో కలిసి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్రెడ్డి భూమి హక్కుదారులైన మంచికలపాటి అనిత, కడప కామేశ్వరీలపై

భౌతిక దాడిచేశారు. 70 ఏళ్ళ కడప కామేశ్వరీపై కనికరం లేకుండా పెద్దిరెడ్డి దాడిచేశాడు. అడ్డుపడిన మంచికలపాటి అనిత పై కూడా గుండెలపై చెయ్యేసి నెట్టి, చీరలాగాడు. మమ్మల్ని కాదని మాలోల్లవి చీకటానికి వచ్చారా లంజాముండల్లారా అంటూ బండ బూతులు తిట్టి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి విరంగం సృష్టించాడు. తాను తెలుగుదేశంపార్టీ నాయకుడ్ని అని, తనపై పోలీస్ కేసుపెట్టిన తనను ఎవరు ఏమి చెయ్యలేరని, మహిళలను బెదిరించాడు. వీరితో పాటు వచ్చిన మురళీ అనే బంధువు కూడా గుండెల పై కొట్టి, గొంతు పట్టుకొని చంపుతానని బెదిరించడన్నారు. పవర్ ఆఫ్ ఆటార్నీ పేరుతో మోసగిస్తు మోసాన్ని గ్రహించి ఎదురు తిరిగిన మహిళలు, సదరు భూమిని అగ్రిమెంట్ చేయించుకున్న దళితులను దూషించి, దాడులు చేస్తు, రిజిష్టర్ భూములను అక్రమిస్తున్న పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డిపై ల్యాండ్ గ్రాబింగ్, ఛీటింగ్, ఎస్సీ, ఎస్టీ, బియన్‌యస్ సెక్షన్లపై కేసులు నమోదు చెయాలని జిల్లా ఎస్పీని బాధిత మహిళలు, దళితులతో పాటు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్న అధికారులు



**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, డిసెంబర్ 4)**

ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లానూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు రెవిన్యూలోని సర్వే నెంబర్ 5/1 నందు17-54 వాగు పోరం బోకు పొలంలో హెచ్చరిక బోర్డులు పెట్టి ఉన్నారు. సదర భూములపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రావటంతో వారి ఆదేశాల ప్రకారము స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతోపాటు అమ్మకాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు ఇప్పటికే 12 ఎకరాల రిజిస్ట్రేషన్ జరిగాయి 2007.2010. అప్పటి రెవిన్యూ అధికారులు ఈ భూములకు ఎన్‌ఓసి ఇవ్వటం జరిగినది రూ. లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అమ్మకాలు కొనసాగించారు ఆ క్రమంలో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఈ రోజున రెవిన్యూ అధికారులు స్వాధీనపరచుకున్నారు కానీ ఈ భూములు 2014 సంవత్సరంలోనే రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన గాని అక్రమ దారులు బోర్డులు తొలగించి భూమిలోని కొంత భాగము జామాయిల్ తోటలు వేసి చుట్టూ కంచ ఏర్పాటు చేసిన గాని ఎలాంటి చర్యలు తీసుకొని ఉండలేదు మరల ఈ రోజున ఇది ప్రభుత్వ భూమిని దీనిని ఉన్నతాధికారుల ఆదేశాలతో స్వాధీనపరుచుకుంటున్నామని మరియు ఈ రోజున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడమైనది ఎన్నిసార్లు బోర్డులు పెట్టినా గాని ఆక్రమణదారులు తొలగించి వాగు పోరంబోకు బంజర భూమి లోనికి ప్రవేశించుచున్నారు అట్టి వారిపై చర్యలు తీసుకోవలసినదిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ భూములపై జరిగిన రిజిస్ట్రేషన్లు చెల్లవని గతంలో భూమిని స్వాధీనపరచుకున్నట్లు హెచ్చరిక బోర్డులు పెట్టి ఉన్నతాధికారి ఆదేశాలతో ఈ రిజిస్ట్రేషన్ చెల్లవని వినుకొండ సబ్ రిజిస్టర్ వారికి సమాచారం అందజేసి ఉన్నారు ఈ వాగు పోరంబోకు భూమిలోనికి ఎవరు ప్రవేశించిన కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపావాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సబ్ జైలు తనిఖీ

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 4)**

గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్‌ను గురువారం ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు మార్పు రావడం కోసం జైలులో ఉంచుతారని, జైలు జీవితాన్ని అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును తాగుడు, మొదలగు వ్యసనాలకు ఖర్చు చేసి, ఒంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దన్నారు. మద్యం తాగి మోటార్ వాహనాలను నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. అరెస్టు, బెయిల్, షూరిటీలు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. జైల్‌లో అందుతున్న సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలకు ఆహారంను అందించటానికై సప్లై చేసిన బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ యు లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్ అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది, విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పాలాభిషేకం చేసిన వికలాంగుల హక్కుల వేదిక





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)**

ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడు వరాలు ప్రకటించడంపై వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, దివ్యాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని, కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు రుణాలు మంజూరు. దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో టిడ్కో గృహాలు మంజూరు, రాజధాని అమరావతిలో దివ్యాంగుల భవన్ ఏర్పాటు, వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాల, అన్ని క్రీడా కార్యక్రమాల్లో వారికి భాగస్వామ్యం కల్పిస్తామని ప్రపంచ దివ్యంగుల దినోత్సవం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం పై వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పరిష్కరించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి మరువలేమన్నారు. కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దివ్యాంగుల సంక్షేమానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎప్పుడు కట్టుబడి ఉన్నారన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కనిగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు వివి మనోహర్ రావు, ఐవి నారాయణ, దొడ్డ సుబ్బారెడ్డిలు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి దివ్యాంగులు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక నాయకులు వేగినేటి సుబ్బారెడ్డి, వేముల మైనర్ బాబు, శ్రీరామ లక్ష్మి, వెంకటేశ్వర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, రెక్కల గోపాల్‌రెడ్డి, బాలనరసయ్య, నారపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ఎం టీచర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

## ఎంఈఓ, తహసిల్దార్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన సిఆర్పీలు






(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 4)

ఏపీ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం స్టేట్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి ఎంఆర్సీ కార్యాలయాలలో పనిచేస్తున్న సిఆర్పిలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుతకాలానికి అనుగుణంగా జీతాలు పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి 2 అచ్యుతసుబ్బా రావుకు, తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్ లక్ష్మీరెడ్డిలకు అందజేశారు. ముందుగా సిఅర్పిలు గోసువెంకటే శ్వర్లు, టి అచ్యుతరావులు కలిసి సంయుక్తంగా పాత్రికేయులతో మాట్లాడుతూ 2011లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ టీచర్లతో సమాన అర్హతలు పొందిన డిగ్రీ, బిఈడి, టెట్‌లతో జిల్లా కలెక్టర్ కమిటీ అధ్యక్షతన డీఎస్సీ ద్వారా రోస్టర్ కం రిజర్వేషన్ పద్ధతిలో మెరిట్ పద్ధతిలో మమ్ములను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 4,034 స్కూల్ కాంప్లెక్స్‌లలో సీఆర్పీలుగా 14 సంవత్సరాల నుండి విద్యాశాఖ సమగ్ర శిక్షలో జీవో ఎంఎస్ నెంబర్ 65 ప్రకారం సిఆర్ఎంటిలు గా పనిచేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఆమోదించిన జీవో నెంబర్ 65 ప్రకారం అన్ని కాంప్లెక్స్‌లలో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన పోస్టులను ఏ, బి ప్రతిపాదించిన క్లస్టర్ విధానాన్ని విరమించాలని, వీలు కాకపోతే విలీనమైన క్లస్టర్ లోనే కొనసాగించాలన్నారు. సిఆర్ఎంటిలలో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి అందరికీ ఒకే రకమైన హెూదా, పనిని కల్పించాలన్నారు. కొన్ని జిల్లాలలో ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులు 50 నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నవారిని మ్యాపింగ్ ప్రక్రియ పద్ధతులు విడనాడి ఖాళీగా ఉన్నపోస్టులలో కొత్త వారిని సిఆర్ఎంటిలుగా నియమించి పని భారాన్ని తగ్గించాలన్నారు. 9 సంవత్సరాల నుండి జీతాలు ఎలాంటి పెంపుదల లేదన్నారు. 2016లో పిఎబిజీవో ప్రకారం రూ.23,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ప్రస్తుతం కాలానుగుణంగా పెరిగిన నిత్యవసర వస్తువులకు అనుగుణంగా జీతాలు పెంచాలని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన స్కూల్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న సిఆర్ఎంటి లకు స్కూల్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులకు పనిచేస్తున్న బేసిక్ శాలరీ రూ.44,570లను రాష్ట్ర ప్రభుత్వం పి అర్ సి అనుసరిస్తూ ఆర్ఎంటిలను అమలు చేయాలన్నారు. సిఆర్ఎంటిలు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారి 1, మండల విద్యాశాఖ అధికారి 2లకు జవాబుదారిగా ఉండటం వలన ఈ ముగ్గురిలో ఏ ఒక్కరికి కనిపించకపోయినా ఆ రోజు పనిచేయలేదనే భావనలో ఉంటున్నారన్నారు. కావున ముగ్గురిలో ఏ ఒక్కరి పరిధిలోనే ఉండేటట్లు మాకు అవకాశం కల్పించి, సిఆర్ఎంటియులకు ఒక నిర్దిష్టమైన జాబ్ చార్ట్‌లను ప్రకటించాలన్నారు. అంతే కాక సిఆర్ఎంటి లను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. సిఆర్ఎంటిలో ఫీల్డ్ లెవెల్‌లో పనిచేస్తున్న ట్రావెలింగ్ అలవెన్స్‌లను నిలుపుదల కాకుండా వాటిని పునరుద్ధరించాలన్నారు. పాఠశాల సమగ్ర శిక్షణలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల అర్హతలతో పని చేస్తున్న సిఆర్ఎంటియులకు డీఎస్సీలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. ఫేషియల్ అటెండెన్స్ ఆర్ఎంటిలు పనిచేస్తున్న అన్ని పాఠశాలలో అవకాశం కల్పించాలన్నారు. సిఆర్ఎంటిల రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచి, రిటైర్మెంట్ గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని అవకాశం కల్పించాలన్నారు. ఇతర ఉద్యోగాలతో సమానంగా పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సిఆర్ఎంటిలు అనారోగ్యంతో గాని, ప్రమాదవశాత్తు యాక్సెంట్ మరణాలు జరిగిన వారికి పది లక్షలరూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అలాగే వారి కుటుంబంలో అర్హత కలిగిన వారికి కారుణ్య నియామకం ద్వారా ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ముందుగా మండల స్థాయిలో, 8వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ల వద్ద, 22వ తేదీన విజయవాడలో ఆత్మీయ గౌరవదీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏపీ సిఆర్ ఎంటీ టీచర్స్ యునైటెడ్ కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల స్థాయి అధికారుల ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేయమని డిమాండ్ చేస్తున్నామన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసిన వారిలో గోసు వెంకటేశ్వర్లు, టి అచ్యుత రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి హెరిటేజ్ పాల పరిశ్రమను సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)

కనిగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం బి కాం విద్యార్థులకు పారిశ్రామిక పర్యటనను విజయవంతంగా నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు స్థానిక హెరిటేజ్ పాల పరిశ్రమను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె ఉషా రాణి ఆధ్వర్యంలో వాణిజ్య విభాగం అధిపతి డాక్టర్ ఎన్ సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు సాయి బ్రహ్మం, నరసింహులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంతపరమైన అంశాలను ప్రత్యక్షంగా పరిశ్రమలో ఎలా అమలు చేస్తున్నారో తెలుసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. హెరిటేజ్ పరిశ్రమ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసులు విద్యార్థులకు పాల సేకరణ దగ్గర నుంచి, ఉత్పత్తి, నాణ్యత నియంత్రణ, ప్యాకేజింగ్, చివరికి మార్కెటింగ్ వరకు గల అన్ని దశలను వివరంగా వివరించారు. విద్యార్థులు ఒక ఉత్పత్తి తయారీలో అయ్యే ఖర్చు, స్టాక్ నిర్వహణ, సరఫరా గొలుసు, పనితీరును దగ్గరగా చూశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి పారిశ్రామిక పర్యటనలు విద్యార్థులలోని నైపుణ్యాన్ని పెంచి, రేపటి వ్యాపార ప్రపంచంలో రాణించడానికి దోహదపడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు గాను విద్యార్థులకు తమ సమయాన్ని కేటాయించిన హెరిటేజ్ యాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పరిశ్రమ సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పర్యటన అనంతరం విద్యార్థులు ఈ అనుభవం తమ చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

## రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 4)



గాయత్రి డిగ్రీ కళాశాల కందుకూరు నందు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీమతి టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ పరిధిలోని స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్ సోదరులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్టీవో టీవీ నాగలక్ష్మి డ్రైవర్ సోదరులకు ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ, పాటల రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి అర్థమయ్యేలా వివరించడం జరిగింది. డ్రైవర్ సోదరులందరూ కూడా పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షితంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థి దశ నుంచి రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ప్రమాదంలో బారిన పడకుండా ఉండాలని ప్రభుత్వం వారు ప్రతి కళాశాల వద్దకు వెళ్లి రహదారి భద్రతపై అవగాహన కల్పి కల్పించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవీఐ జె అనిల్ కుమార్ డ్రైవర్ సోదరులందరూ ఆ డ్రైవ్ చేయడానికి ముందు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ యొక్క ఉపయోగించే విధానాన్ని ఫైర్ సిలిండర్, హ్యామర్ యొక్క వాడుక ఉపయోగాన్ని పిల్లలకు తెలియచేయాలని, ఎక్కువమంది డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్‌ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా కందుకూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కోటిరెడ్డి నగర్ నందు కూడా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిలిండర్ వాడుక గురించి డెమో రూపంలో ప్రదర్శించడం జరిగింది.





## కనిగిరి అభివృద్ధే తన కర్తవ్యం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 4)

కనిగిరి నియోజకవర్గ అభివృద్ధే తన కర్తవ్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరిలో డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ వెనుకబడ్డ కనిగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పదేళ్ళ పాలనలో జరగని అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత శాశ్వత సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. నియోజకవర్గంలో గోకుల షెడ్లను సన్నకారు రైతులకు ఇప్పించడం జరిగిందని, వాటిని త్వరితగతిన నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ప్రకాశం, మండల పార్టీ అద్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, బొల్లా నరసింహారావు, కీలం ఇంద్రభూపాల్‌రెడ్డి, రమేష్, రామయ్య, టిడిపి నాయకులు ఎం చెంచిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, పువ్వాడి నాగరాజు, ఇర్రి కోటిరెడ్డి, అమీర్, కుందురు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు·





## తల్లిదండ్రులూ..తప్పక రావాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 4)

మండలంలో నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి తల్లిదండ్రులందరూ తప్పక రావాలంటూ, ఎన్ఆర్ తురిమెల్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు గురువారం ఇంటింటికీ ఆహ్వాన పత్రికలను అందించారు. పేరెంట్స్ కమిటీలు,తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల విద్యార్థుల సమగ్ర ప్రగతిని ప్రతిబింబించేలా పండుగ వాతావరణంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు, ఉపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మమ్మ తెలిపారు.

## నేడు పాఠశాలల్లో మెగా పండగ








(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, డిసెంబర్ 4)

మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు పూర్వ విద్యార్థులు హాజరై తమ విలువైన సలహాలు అందించి, పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తెలియజేశారు. ఈ సమావేశం పాఠశాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసే సమావేశం, దీనిలో ప్రతి విద్యార్థి, విద్యా ప్రగతి, ప్రవర్తన, ఆరోగ్యం, హాజరు, మొదలైన అంశాలతో కూడిన ప్రోగ్రెస్ కార్డు విద్యార్థులకు అందించి వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ముఖాముఖిగా మాట్లాడతారు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పై సమీక్షిస్తారు, ప్రభుత్వ పథకాలు, బడి వాతావరణం,వసతులు, విద్య నాణ్యత మరియు పాఠశాల లో ఉన్న సమస్యలపై అందరి సహకారం తీసుకుంటారు. మరియు పాఠశాలలో ఉన్న గ్రంథాలయ పుస్తకాలు, క్రీడా సామాగ్రి, సైన్స్ ప్రాజెక్టులు, టిఎల్ఎం మెటీరియల్ ప్రదర్శిస్తారు. సమావేశం చివరిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పూర్వ విద్యార్థులు అందరూ కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం చేయడం జరుగుతుందన్నారు.

## చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న సిఆర్ఎంటిలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 4)

తాము చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా కష్టాలను తొలగించాలంటూ గోపవరం పట్టణానికి చెందిన క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ (సిఆర్ఎంటి)లు పేర్కొంటున్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర యూనిట్ పిలుపులో భాగంగా తమ కష్టాలను వివరిస్తూ గోపవరం మండలాల్లోని ఎంఈఓ 1 చెన్నయ్య, ఎంఈఓ 2 రఘురామ్ లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ఏ విధమైన వేతన పెంపుదల లేకుండా 2016 సంవత్సరంలో ఫ్యాబ్ ఆమోదించిన 23,500 రూపాయల వేతనాలను మాత్రమే చెల్లిస్తుందని పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ అతి కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ కాంప్లెక్స్‌లను ఏ, బి క్లస్టర్ ప్రాతిపదిత విధానాన్ని విరమించాలని 2016లో ఫ్యాబ్ ఆమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటి లు అర్హతల ఆధారంగా వేతనాలను పెంచాలని ఎంటీఎస్‌లు అమలు చేయాలన్నారు. డీఎస్సీలో వెయిటేజీలు ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెంచులను పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు రమణయ్య, శ్రీనివాసులు, లక్ష్మీదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

# నేటి యువత ఆలోచనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి



జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

నేటి యువత ఆలోచనలు, మేధోసంపత్తి సమాజంలో నెలకొని వున్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో త్రిబుల్ ఐటి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలను జిల్లా కలెక్టర్ ఆసక్తితో తిలకించడంతో పాటు ప్రాజెక్టు పనిచేయు విధానాన్ని విధ్యర్దుల నుండి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి యువత ఆలోచనలు, మేధోసంపత్తి సమాజంలో నెలకొని వున్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. యువత యొక్క వినూత్న ఆలోచనలు, మేధోసంపత్తిని, ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించేందుకు జిల్లాలో ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు మెరుగైన భవిష్యత్తును కల్పించేందుకు తద్వారా సమాజానికి ఉపయోగపడేలా ఉంటుందన్నారు. ఈ రోజు పలువురు విద్యార్థులు స్వీయ నియంత్రణతో నీటి ట్యాంక్ నింపే వ్యవస్థ, స్మార్ట్ నీటి భద్రత, వ్యాధి హెచ్చరిక వ్యవస్థ, టచ్‌లెస్ స్మార్ట్ డస్ట్‌బిన్, వాయిస్ నియంత్రిత వీల్ చైర్, ఆధారిత సెలైన్ మానిటరింగ్, హెచ్చరిక వ్యవస్థ, ఓవర్ హెడ్ ట్రాన్స్మిషన్ లైన్ల కోసం వైఫై ఎనేబుల్ ఫాల్ట్ డిటెక్షన్ సిస్టమ్, రియల్ టైమ్ లొకేషన్ మరియు అత్యవసర హెచ్చరికలతో కూడిన కాంపాక్ట్ మహిళా భద్రతా పరికరం వంటి నమూనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఈ నమూనాలను ఎంతో ఉపయోగపడతాయని, క్షేత్రస్థాయిలో ఈ నమూనాలను పైలెట్ ప్రాజెక్టుగా వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వపరంగా ఆర్థిక తోడ్పాటు కల్పించడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని, వారి ఆలోచనలకు అనుగుణంగా యువత కూడా తమ ఆలోచనలను, మేధోసంపత్తిని పెంపొందించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రత్యేకంగా జిల్లాకు సంబంధించిన ఒక యాప్‌ను అభివృద్ధి చేయిస్తున్నానన్నారు. దీని ద్వారా వివిధ రంగాలలో నిపుణులైన వారితో జిల్లాలోని యువత తమ ఆలోచనలతో అనుసంధానం కావచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డివిఆర్ మూర్తి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రవి తేజ, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, త్రిబుల్ ఐటి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 4)

లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాట్లను గురువారం మండల విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, లైబ్రరీ బుక్స్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర కిట్స్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్, తల్లికి వందనం, లాంటి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను పేరెంట్స్‌కు వివరించాలని, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## పోలీస్ స్టేషన్‌లో సామాజిక తనిఖీ నిర్వహించిన దర్శి డిఎస్పీ బి లక్ష్మి నారాయణ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 4)

తర్లుపాడు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో బుధవారం దర్శి డిఎస్పీ బి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ కార్య క్రమం జరిగింది. ఈ తనిఖీలో పొదిలి సిఐ యం రాజేష్ కుమార్, తర్లుపాడు ఎస్ఐ బి బ్రాహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీలో భాగంగా డిఎస్పీ లక్ష్మి నారాయణ పోలీస్ స్టేషన్ రికార్డులను, కేసుల పురోగతిని, ఉద్యోగుల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పించేందుకు, అలాగే నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో ఆయన వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమం పోలీస్ స్టేషన్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని, పెంచేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు తీర్చిన 'జీసస్ లవ్స్ మినిస్ట్రీస్' డీప్ బోర్ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 4)

తర్లుపాడు మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీలో గత కొద్ది నెలలుగా ప్రజలను వేధిస్తున్న తీవ్రమైన నీటి కొరతకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ చొరవతో కాలనీలో డీప్ బోర్ వేయడం జరిగింది. గత కొన్ని మాసాలుగా తర్లుపాడు ఎస్సీ కాలనీ వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను కాలనీ పెద్దలు, సంఘ పెద్దలు కలిసి జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. నీటి అవసరాన్ని గుర్తించిన డైరెక్టర్ గుర్రం శేఖర్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మంగళవారం డీప్ బోర్ వేయించారు. దాదాపు మూడు అంగుళాల నీరు రావడంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సునీత రూత్ బెన్ని మాట్లాడుతూ, త్వరలోనే ఈ బోరునకు అవసరమైన మోటారు, ప్యానెల్ బోర్డు, పైపులను బిగించి పూర్తి స్థాయిలో నీటిని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని తర్లుపాడు గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు ప్రారంభించారు. నీటి సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపినందుకు తర్లుపాడు ఎస్సీ కాలనీ ప్రజలందరూ జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ గుర్రం శేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పల్లెపోగు ఎబినేజర్, గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ ఎం ఎస్ విజయకుమార్, స్టాఫ్ దివ్య జ్యోతి, దివ్య రాణి, ఫీల్డ్ వర్కర్స్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ రమేష్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, డిసెంబర్ 4)

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూజెండ్ల మండలంలోని అయినవోలు గ్రామ పీపీసీ (వరి కొనుగోలు కేంద్రం)పై ఆకస్మిక తనిఖీని మండల రెవెన్యూ అధికారి జి రమేష్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎ ఆంజనేయులు నాయక్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న సదుపాయాలు, రైతులకు అందించే సేవలను అధికారులు పరిశీలించారు. తనిఖీ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి జి రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఫీల్డ్ ఫంక్షనరీ రైతు స్థాయిలో పీపీసీ కొనుగోలు కార్యకలాపాలపై స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పీపీసీ వద్ద గన్నె సంచులు, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రి తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి అంజనేయులు నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర వివరాలను రైతులకు అందించారు. గ్రేడ్-ఏ వరికి క్వింటాల్‌కు రూ.2,389 కామన్ వెరైటీ వరికి క్వింటాల్‌కు రూ.2,369 మద్దతు ధరగా నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. వరి కొనుగోలు సమయంలో కేంద్ర ప్రభుత్వం అనుమతించిన గరిష్ట నాణ్యత పరిమితులు, తేమ శాతం మరియు ఇతర క్వాలిటీ పారామీటర్లపై స్పష్టంగా వివరించారు. అదనంగా, 40 కిలోల గన్నె సంచి ధర రూ.4.74గా, ప్రతి క్వింటాల్‌కు కార్మిక చార్జీలు రూ.22గా నిర్ణయించినట్లు తెలిపారు. రవాణా చార్జీలు జిల్లా స్థాయిలో స్థిరంగా నిర్ణయించినట్లు కూడా వివరించారు. రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే టోల్‌ఫ్రీ నంబర్ 1967 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 8897798430 కు సంప్రదించవచ్చని అధికారులు సూచించారు. ఇనావోలు పీపీసీ కేంద్రంలోని కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు రైతులకు ఇబ్బందులేమీ లేకుండా కొనసాగించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇద్దరు అధికారులు ఆదేశించారు.



## రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి రైతు ప్రగతే రాష్ట్ర ప్రగతి

### డిమాండ్ ఆధారిత పంటలతో మెరుగైన ఆదాయ మార్గాలు
### వినుకొండను ఉద్యాన పంటల కేంద్రంగా మార్చడమే లక్ష్యం
### ఎమ్మెల్యేగా వచ్చే వేతనం రైతులు, దివ్యాంగులకే ఖర్చు
### రైతు విజ్ఞాన యాత్ర ప్రారంభంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు






(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 4)

రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. రైతు ప్రగతే రాష్ట్రప్రగతి అన్న నమ్మకం, నినాదంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి కలలుగంటున్న స్వర్ణాంధ్ర సాధనకు అదే తొలి మెట్టుగా పేర్కొన్నారు. వినుకొండను హార్టీక ల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని రైతులు గురువారం ఉద్యాన విజ్ఞాన యాత్రకు తరలివెళ్లారు. యాత్ర వాహనాలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ఉద్యాన రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా ఏలూరు జిల్లా పెదవేగి, జంగారెడ్డిగూడెంలో 2 రోజు ల పాటు పామాయిల్ తోటలు సందర్శించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఉద్యానపంటల ద్వారా రైతులకు ఎకరాకు రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయం వస్తోందని అవే అవకాశాలు మిలిగిన రైతులు కూడా అందిపుచ్చుకోవాలన్నారు. కూరగాయ పంటల్లోనూ ఎకరాకు రూ. 2-3 లక్షల ఆదాయం వస్తోందని విజ్ఞానయాత్రల ద్వారా ఆయా అంశాలపై అవగా హన పెంచుకోవాలని కోరారు. 40 నుంచి 50వేల ఎకరాల్లో ఉద్యాన పంటల్ని ప్రోత్సహించడం ద్వారా వినుకొండను కూడా ఒక హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పంగా పెట్టుకున్నామ న్నారు. పామాయిల్ పంట ద్వారా 30 ఏళ్లపాటు స్థిరమైన ఆదాయం వస్తుందని, తూర్పు, పశ్చి మగోదావరి జిల్లాల్లో అది నిరూపణైందన్నారు. అందుకోసం ఇకపై ఎమ్మెల్యేగా ప్రతి నెలా వచ్చే జీతాన్ని రైతు విజ్ఞాన యాత్రలు, దివ్యాంగులు, నియోజకవర్గాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలకు ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో శివశక్తి ఫౌండేషన్ ద్వారా కూడా ఇలాంటి పంటల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. వరి వంటి సాధారణ పంటలతో తక్కువ ఆదాయం వస్తోన్న నేపథ్య ంలో డిమాండ్ ఆధారిత పంటలవైపు మారడం అనివార్యమని రైతులు గుర్తించాలని సూచించా రు. 90%రాయితీతో డ్రిప్, రాయితీపై డ్రోన్లు, యంత్రపరికరాల పథకాల్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. రైతుబాగు కోసం చంద్రబాబు తెచ్చిన పంచసూత్రాలతో తప్పక విజయం సాధిస్తా మన్నారు. గత ప్రభుత్వం గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా రైతుల్ని నిర్లక్ష్యం చేయడమే కాక పథకాలు, రుణాలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం దిగుబడులు పెంచే అగ్రిటెక్‌పై దృష్టి పెట్టి పనిచేస్తున్నామని, ఏఐని కూడా ఉపయోగించుకుంటామన్నారు. ఈ సందర్భంగానే దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన వరాలపై హర్షం వ్యక్తం చేశారు చీఫ్‌విప్ జీవీ. ఉచితబస్సు ప్రయాణం, సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అర్బన్ హౌసింగ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ దివ్యాంగులకు కేటాయించడం చాలా గొప్ప విషయం అన్నారు. దివ్యాంగ విద్యార్థుల కు ఉపకారవేతనాలతో పాటు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం చాలామంచి విషయమన్నారు. జనసేన నాయకులు శ్రీనివాసరావు, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# త్వరలోనే మార్కాపురంకు నూతన మిర్చి యార్డు తీసుకువస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 4)

త్వరలోనే మార్కాపురానికి నూతన మిర్చి యార్డు తీసుకువస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 27వ వార్డ్‌లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజల నుద్దేశించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమన్నారు. ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారన్నారు. త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా హయాములో రాష్ట్రము దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంద అన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వార్డు ప్రజలు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి వి కృష్ణారావు, తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

### ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 4)

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 52 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయండి

### నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి

### తక్షణమే రూ.2000 కోట్లు నిధులు కేటాయించాలి

### మహాసభలను జయప్రదం చేయాలంటూ నాలుగు రోడ్ల కూడలిలో కరపత్రాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 4)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 6, 7 తేదీలలో కడపలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని , బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి తక్షణమే కూటమి ప్రభుత్వం రూ.2000 కోట్లు నిధులు విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు శనివారం నిర్వహించి బహిరంగ సభ సంబంధించి కరపత్రాలను ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిధులు విడుదల చేయడంలో వైఫల్యం చెందిందని నియోజకవర్గ నిధులు అభివృద్ధికి మహాసభలు వేదిక కాబోతున్నాయని, ఈ మహాసభలలో నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొని తమ సమస్యలను తమ పార్టీ దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు. మన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో బిజెపి తన ప్రయోజనాలకు రాష్ట్రంలో నిర్భాటరకంగా అమలు చేయడానికి బిజెపి ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నారని, ఇందుకు టిడిపి ప్రభుత్వం ఏమాత్రం తీసి పోలేదని వారన్నారు. స్మార్ట్ మీటర్లు విద్యుత్ చార్జీల పెంపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో గతంలో జగన్మోహన్ రెడ్డిని విమర్శించిన చంద్రబాబు నేడే ఆవిధానమే నిసిగ్గుగా కొనసాగిస్తున్నారని, పి పి పి పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు చేరవేస్తున్నారని, పెట్టుబడుల ఆహ్వానం పేరుతో ప్రభుత్వ భూములను సంపదను కార్పొరేట్లకు దారా దత్తం చేస్తున్నారని ,ఆంధ్రప్రదేశ్ ను ఆదానికి అడ్డాగా మారుస్తున్నారని ఎన్నికల సందర్భంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టేసి సంక్షేమ పథకాలు అన్నిటిని, అర కొరక అమలు చేస్తున్నారని, మహిళలకు 19వ ఏట నుండి 1500 రూపాయలు ఇస్తామని చెప్పి, పింఛను, నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసిన తీరా గెలిచిన తర్వాత ముఖం చాటేసారు అన్నారు. పేదరిక నిర్మూలనకు లక్ష్యం నుండి ప్రభుత్వం తప్పుకొని బడా కార్పొరేట్ కంపెనీలకు దేశ వనరులను అప్పగిస్తున్నారని వారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో వైఫల్యం చెందిందని ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను గాలికి వదిలేసారని ఈ నేపథ్యంలో 6 ,7 జరిగే రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతామని వారన్నారు. ఈ మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి దింపాకర్ భట్టాచార్య గారు, విశిష్ట అతిథులు, పార్లమెంట్ సభ్యులు సుధామ ప్రసాద్ గారు, కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు , రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గారితో పాటు రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు గారు 26 జిల్లాల నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని, ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి భవిష్యత్ కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు విజయరావు, నారాయణ, శివరాం, చెన్నయ్య, రమణయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామికి జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 4)

రాష్ట్ర సాంఘీ, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూర్పునాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో శుభాకాంక్షలు తెలిపి చిత్రపటాన్ని అందజేశారు.

## దేవాదాయశాఖ భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

### సాగు చేస్తున్న రైతులకు నోటీసులు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 4)

స్థానిక రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం దేవాదయశాఖ భూములను పరిశీలించి వాటిని సాగు చేస్తున్న రైతులకు నోటీసులు జారీ చేశారు. చీమకుర్తి మండలం గోనుగుంట గ్రామం నందు శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థాన భూములు, చీమకుర్తి గ్రామం నందు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం భూములు, చంద్రపాడు గ్రామం నందు శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దేవస్థాన భూములు ఉన్నాయి. సదరు భూములను దేవస్థానం వారి పేరున నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వారికి అర్జీ దాఖలు పరిచిన నేపథ్యంలో దేవాదాయ శాఖఎగ్జిక్యూటివ్ అధికారి, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ సర్వేయర్లతో కలిసి గోనుగుంట గ్రామంలోని సర్వే నంబర్ 44, 739 చీమకుర్తి గ్రామంలోని 235, 237 సర్వే నంబర్లు చంద్రపాడు గ్రామంలోని సర్వే నంబర్ 274, ను గురువారం సంయుక్తంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎగ్జిక్యూటివ్ ఎండోమెంట్ ఆఫీసర్లు రజని కుమారి, లక్ష్మీప్రసన్న, మండల సర్వేయర్ మోజెస్, చక్రవర్తి పాల్గొన్నారు. సదరు సర్వే నెంబర్ నందు సాగులో ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి వారి వద్ద ఉన్న డాక్యుమెంట్‌లను తెప్పించి విచారణ చేశారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని తెలియజేశారు.

## ఆటోడ్రైవర్‌లకు ప్రమాదాలపై అవగాహన




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 4)

మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద గురువారం ఆటో డ్రైవర్లతో ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా సిఐ షేక్ అన్వర్ భాష, ఎస్ఐ జి సుబ్బారావు లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ మద్యం తాగి నడపడం పరిమితికి మించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకోవడం ముందు సీట్లో అటు ఇటు కూర్చోబెట్టుకోవటం, సౌండ్ బాక్స్ అమర్చటం హైవేపై అతివేగంగా నడపడం రైతు కూలీలను 15 నుంచి 20 మంది దాకా ఎక్కించుకొని కూలి పనులకు తీసుకెళ్లడం సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఆటో ఇచ్చి నడపటం, మైనర్ బాలులతో ఆటో నడిపించడం పై నేరమన్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష, ఎస్ఐ జి సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# కిరాయి మీడియాతో జగన్ అసత్య ప్రచారాలు మానాలి

## ప్రజా సమస్యల పట్టని జగన్‌కి మాట్లాడే హక్కు లేదు
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 4)

రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రజాదరణతో ముందుకు వెళ్తుంటే రాజకీయ స్వార్థం కోసం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి దుష్ప్రచారాలు చేయటం సిగ్గుచేటని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు గ్రామంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కళ్ళున్న కబోదిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. విలేకరుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు పై జగన్మోహన్‌రెడ్డి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడడం చేతగాని జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దేంగా నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు పై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ఇలా అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేయటం వలనే 151 సీట్ నుంచి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన సిగ్గు రాలేదని దుయ్యబట్టారు. 3వేల కోట్లు కేటాయించి ధనల స్త్రీ కరణ చేస్తానని చెప్పి మూడు రూపాయలు కూడా ఇవ్వని రైతు ద్రోహి జగన్ రెడ్డి అని విమర్శించారు. వైసిపి పాలనలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి సంవత్సరం గడిచిన డబ్బులు జమ చేయకపోవడం, రైతు రైతు పథకాలు ఎత్తివేయటం, మైక్రో న్యూట్రిన్స్, డ్రిప్ ఇరిగేషన్ తొలగించి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వలన నాడు రైతులు ఆత్మహత్యలు పాలైన పాపం జగన్ దేనని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి పరిశ్రమలు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి వస్తుంటే తట్టుకోలేని జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకునే కుట్రలు చేస్తున్నాడని, కిరాయి మీడియాతో ఇటువంటి ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. మొందా తుఫాన్ తో ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతుంటే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ అండగా నిలిచి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. వరద బాధితులకు సహాయం చేయకుండా జగన్మోహన్ రెడ్డి బెంగళూరు పారిపోయాడని విమర్శించారు. వైసీపీ పాలనలో ఒక్క ప్రాజెక్టును కూడా ముందుకు నడపకుండా 10 లక్షల కోట్లు అప్పులు చేసి దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలతో గ్లోబల్ ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డి ప్రజల్లోకి వెళితే చీపుర్లతో సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దాంట్ల వారి పాలెం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి రూ.30,080 చెక్కు అందజేత



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, డిసెంబర్ 4)

ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి లబ్ధిదారునికి ఆర్థిక సాయం అందింది. నూజెండ్ల మండలం, దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన మోటకట్ల రమణ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు రూ.30,080 మొత్తాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు మంజూరైన చెక్కును గురువారం వినుకొండలో అందజేశారు. వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ చేతుల మీదుగా మోటకట్ల రమణకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా, లబ్ధిదారులు మోటకట్ల రమణ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా లభించిన ఆర్థిక సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు యోగేశ్వరరావు, దాంట్లవారిపాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల గురువారెడ్డి, మద్దిరెడ్డి కేశవరెడ్డి, మక్కెళ్ళ పెద్ద వెంకటరావు, భవనం నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ









(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 4)

ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి మండలంలోని లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్ళి వారి బాగోగులు అడిగి తెలుసుకుని అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో కిలారి వెలుగొండయ్య (సిద్ధవరం)కి రూ.13,000, కనకంపాటి వెంకటేశ్వర్లు (చిన్నారికట్ల)కి రూ.72,991, ఉట్టి కొండ బాల అంకమ్మ (సిద్ధవరం)కి రూ.27,114, బోనం సునీత (పాతపాడు)కి రూ.27,493, యేదుబాటి మల్లేష్ (గరిమనపెంట)కి రూ.25,166, ప్రజాపతి భద్రం (గొట్లగట్టు)కి రూ.37,114, వంకాయలపాటి వెంకటనారాయణ (గొట్లగట్టు)కి రూ.25,655, నాలి తిరుపతయ్య (నాయుడుపేట)కి రూ.68,916, తంత్రి పద్మ (పేరారెడ్డి పల్లె)కి రూ.25,541 రూపాయలు, మంగమూరి పోలురాజు (నాగంపల్లి)కి రూ.30,000, వెరసి మొత్తం రూ.3,52,990 ల విలువ గల చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ కష్టం వచ్చినా మీకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తోడుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి డాక్టర్ స్వామి పుట్టినరోజు వేడుకలు

## తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం























(షణ్ముఖ వెలుగు, కొండపి, డిశంబర్ 4)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు మంత్రిని కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.